క్లుప్తంగా

15న వేలంపాట

కడప కల్చరల్ : కడప నగరం మోచంపేటలోని శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలోని మండపాన్ని సంవత్సరంపాటు లీజుకు ఇచ్చేందుకు ఈనెల 15న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కడప గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీధర్ తెలిపారు. వచ్చే సంవత్సరం మే 15 వరకు లీజుకు ఇచ్చేందుకు ఆలయ మండపంలో దేవదాయ ధర్మదాయ అధికారుల సమక్షంలో ఉదయం 10 గంటలకు బహిరంగవేలం వేయనున్నట్లు తెలిపారు.

పరిశోధక విద్యార్థికి డాక్టరేట్



ప్రవీణ్‌కుమార్

వైవీయూ : వైవీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ పరిశోధక విద్యార్థి పసుపుల ప్రవీణ్ కుమార్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో 'ఎలైట్ అథ్లెట్లలో కుడి, ఎడమ జఠరికల నిర్మాణ, క్రియాత్మక వైవిధ్యాలపై శాస్త్రీయ పరిశోధన' అన్న అంశంపై ఈయన చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.

అన్నదానం



రోగులకు అన్నం వడ్డిస్తున్న డాక్టర్ తాజుద్దీన్

కమలాపురం : అన్నదానం గొప్పదని కమలాపురం సీహెచ్‌సీ వైద్యాధికారి తాజుద్దీన్ తెలిపారు. సోమవారం స్థానిక సీహెచ్‌సీలో దాతల సహకారంతో మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాస్టర్ రాజ్ కుమార్ ప్రార్థన చేయగా డాక్టర్ తాజుద్దీన్ ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్నదానం ఏర్పాటు చేయడం హర్షణీయం అని ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్‌ను అభినందించారు. డాక్టర్ శిల్ప, మన ఊరు సేవాసమితి ఛైర్మన్ శీలం శ్రీనివాసులు, హెఆర్‌సీ ఛైర్మన్ సిద్ధయ్య, కట్ట చిన్న హెడ్ సిస్టర్ ఎస్తేర్, విజ్ఞేష్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న కళాశాల అధ్యాపకులు

కడప ఎడ్యుకేషన్ : కందుల విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి(నాని) పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం రిమ్స్ వద్ద కేఎస్ఆర్ఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెగా రక్తదానం శిబిరంలో కళాశాలకు చెందిన 55 మంది కళాశాల సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో 55 మంది కళాశాలకు చెందిన విద్యార్థులతోపాటు అధ్యాపకులు రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నాగరాజు, పీడీ వంశీనాయక్ పాల్గొన్నారు.

రక్తదానం



రిమ్స్‌లో రక్తదానం చేస్తున్న రక్తదాత

కడప ఎడ్యుకేషన్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న పేషెంట్‌కు రక్తం అత్యవసరం అని రిమ్స్ వైద్యులు సూచించడంతో ఖుస్ కా రిష్టా చైర్మెన్ తారిఖ్ అలీ ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం ముగ్గురు వ్యక్తులు స్వచ్ఛందగా రిమ్స్‌కు వచ్చి ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వం చాటుకున్నారు. అత్యవసర సమయాల్లో ముందుకు వచ్చి రక్తదానం చేసిన రక్తదాతలు ఖలీల్, వేణు, జాకీర్‌లతోపాటు ఖుస్ కా రిష్ట సంస్థకు మధుసూదన్‌రాజు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలను తెలియచేశారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

కడప కల్చరల్ : కడప ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ (ఆవోపా) సంస్థ మహిళా విభాగం అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని సంస్థ కడప యూనిట్ అధ్యక్షులు ఆకుల సత్యప్రసాద్, రాష్ట్ర సభ్యుడు బొగ్గరపు బాలకృష్ణ తెలిపారు. సంస్థ అమలు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు దేవరశెట్టి శ్రీలక్ష్మి, కవిత, సూర్యతేజ, చంద్రమోహన్‌ల సహకారంతో కడప నగరం వై జంక్షన్‌లో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి కామిశెట్టి సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల నమ్మకం జగన్



48వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా



2వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల నమ్మకం జగనేనని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. సోమవారం ఉదయం 48వ డివిజన్‌లోని రియాజ్ హాల్, లోహియా నగర్ ప్రాంతాల్లో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న నవరత్న పథకాల వల్ల ప్రతి ఇంటా వెలుగులు ప్రసరించాయన్నారు. చంద్రబాబును నమ్మి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న ఏ పథకాలు అందవని హెచ్చరించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్యయాదవ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి, మధువర్ధన్, సుబ్బన్న, శివారెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం 2వ డివిజన్‌లోని బ్రహ్మయ్య పెట్రోల్ బంకు దగ్గరి నుంచి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు అమలు చేయలేని హామీలిస్తున్నారని, వాటిని నమ్మి ఓటేస్తే మోసపోక తప్పదని హెచ్చరించారు. వైఎస్ జగన్ చేయగలిగేవి మాత్రమే చెప్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ ఎం. సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, ఆర్‌వీ రమణ, మదన్‌మోహన్‌రెడ్డి, తిలక్‌నగర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాయా కూటమిని ప్రజలెవరూ నమ్మడం లేదు

టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి మాయా కూటమిగా ఏర్పడ్డాయని, ఆ కూటమిని ప్రజలెవరూ నమ్మడం లేదని మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్ అన్నారు. సోమవారం స్థానిక 8వ డివిజన్ శంకరాపురంలో బలిజ సంఘ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోటక్రిష్ణ, దాసరి శివప్రసాద్, శివకేశవ, నారాయణస్వామి రాయల్, వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో..

కడప నగరంలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీహెచ్‌బీ కాలనీ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, తద్వారా జగనన్నను మరోసారి సీఎం చేయాలని కోరారు. ప్రతి ఇంటికీ టేబుల్ క్యాలెండర్, ప్యాకెట్ క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో..

స్థానిక 28వ డివిజన్‌లోని బుచ్చర్ వీధి, మేకలదొడ్డి ప్రాంతాల్లో కార్పొరేటర్ అరీఫుల్లా బాషా ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా సతీమణి ఫాతిమా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు వెంకట సుజిత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



8వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్



మోర్ మార్కెట్ వద్ద ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వై. మాధవి, శ్రీరంజన్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



బుగ్గలేటిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న రమ్యతారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి



వీరపునాయునిపల్లె: ఓబుల్‌రెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి



చదిపిరాళ్లలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కమలాపురంలో ప్రచారం చేస్తున్న డాక్టర్ నూరీ పర్విన్

చింతకొమ్మదిన్నె : వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని సోమవారం మండలంలోని బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలో గల గూడవాండ్లపల్లి, భీరం ఖాన్ పల్లి, బుగ్గలేటి పల్లి గ్రామాల్లో కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, ఆయన అల్లుడు విజయభాస్కర్ రెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని వారు ఓటర్లతో అన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.రవీంద్రనాథ్ రెడ్డిని, కడప పార్లమెంటు సభ్యునిగా వైఎస్ అవినాష్‌రెడ్డి ని ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ మునయ్య, సర్పంచు నాగముని, మండల నాయకులు గూడా రాజశేఖర్ రెడ్డి, గూడా కిరణ్ కుమార్ రెడ్డి, గూడా సదానంద రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నీలకంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఓటెయ్యండి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఓటెయ్యండని డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నేల తిమ్మాయపల్లె, ఓబుల్‌రెడ్డిపల్లె, మర్రిపల్లె గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సజావుగా సాగాలన్నా, వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే పింఛన్ అందించాలన్నా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని తెలియజేశారు. రాష్ట్రంలోని రైతులకు, అక్క చెల్లెమ్మలకు మంచి జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకొంటేనే సాధ్యమవుతుందన్నారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచ్ నాగమునెమ్మ, ఎంపీటీసీ శివసంధ్య, మాజీ ఎంపీపీ వీరయ్య యాదవ్, స్థానిక నాయకులు విజయ్‌కుమార్ యాదవ్, గంగాధర యాదవ్, రాజమ్మ, బాదుల్లా, రహంతుల్లా, డీలర్ గంగాధర, శంకర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నకు ఓటేయండి

కమలాపురం : మీ ప్రాంత అభివృద్ధికి, మీ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నకు ఓటేయాలని డాక్టర్ నూరీ పర్విన్ ప్రజలను కోరారు. సోమవారం కమలాపురం పట్టణంలోని 1, 2, 16, 19 వార్డుల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మీ కుటుంబాలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరో సారి సీఎం చేయాలన్నారు. అలాగే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు మహ్మద్ సాదిక్, ఖాజా హుసేన్, మస్తానయ్య, షారుక్ ఖాన్, గౌస్ మోదీన్, గౌస్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

చదిపిరాళ్లలో..

మండలంలోని చదిపిరాళ్లలో వైఎస్సార్ సీపీ నాయకులు క్రిష్టారెడ్డి, మునీంద్రారెడ్డి, జయసుబ్బారెడ్డి, చిన్న, బాబు, మధుసూధన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

రెండో రోజు 87.6 శాతం ఓటింగ్

కమలాపురం : కమలాపురం పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో రెండో రోజు 87.6శాతం ఓట్లు పోల్ అయినట్లు ఏఆర్ఓ సుబ్రమణ్యం తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఎమర్జెన్సీ శాఖలైన పోలీస్, మెడికల్ సిబ్బందికి సోమవారం పోలింగ్ నిర్వహించారు. మొత్తం 526 మంది సిబ్బంది ఓట్లు వేయాల్సి ఉండగా 461 మంది ఓట్లు వేశారని, దీంతో 87.6 శాతం ఓటింగ్ జరిగినట్లు ఏఆర్ఓ తెలిపారు. ఏదైనా కారణాల చేత ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఓట్లు వేయలేని వారు ఉంటే ఆర్ఓ అనుమతి తీసుకుని ఓటు హక్కు వినియోగించు కోవచ్చని ఆయన అన్నారు.

బాలల ఆరోగ్యంపై దృష్టి ఉంచాలి

కడప కల్చరల్ : బాలల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి మౌల్వి ఖాజీ షేక్ మొహమ్మద్ అలీ రషది, కోశాధికారి మౌలానా ఎండీ నూరుల్లా సాహెబ్‌లు కోరారు. సోమవారం కడప నగరంలోని బీడీ కాలనీలో ఉన్న మక్కా మసీదులో లజనతుల్ ఉలమ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వడుగులు (ఖాత్నా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉచిత వడుగులు కార్యక్రమం నిర్వహించామన్నారు. వడుగులు చేయించుకున్న పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారంతో కూడిన పదార్థాలు, సరుకులతో పాటు, ఉచిత మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ ఎండి అస్గర్ అలీ సాబ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎజాజ్ అహ్మద్, డాక్టర్ ఫయాజ్ అహ్మద్, మక్కా మస్జిద్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వర్ బాష, ఇమామ్ హజరత్ షేక్ ఎం.డి నూరుల్లా, మౌజన్ సయిద్, డాక్టర్ ముజీబ్, కెవి మెడికల్ స్టోర్ యూసుఫ్, బాషా పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



నందిమండలం రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

పెండ్లిమర్రి : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి.. మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పెండ్లిమర్రి మండలంలోని భారీ బైకు ర్యాలీ చేసి, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెట్టాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

హోమ్ ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



హోమ్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా సీనియర్ సిటిజన్‌కు సిరా రాస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్ : హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ సూచించారు. సోమవారం కడప నగరంలోని గాంధీనగర్ హైస్కూల్, జయనగర్ బాలికల హైస్కూల్‌లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా బీఎల్ఓ, పోలీస్, ఎమర్జెన్సీ సర్వీసు వారు ఓటు హక్కు వినియోగించుకొనుటకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటింగ్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 85 సంవత్సరాలు పైబడిన వారికి 40 శాతం అంగవైకల్యం ఉన్నవారికి, కోవిడ్ బారిన పడిన వారి కోసం జరిగిన హోమ్ ఓటింగ్ ప్రక్రియలో కమిషనర్ పాల్గొని ఓటు వేయించారు. శాస్త్రి నగర్, ఐటీఐ, పవన్ స్కూల్, బ్రాహ్మణ వీధుల్లో హోం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటింగ్ విధానాన్ని వివరించారు. కమిషనర్ స్వయంగా ఓటరుకు సిరాను రాసి ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్‌ను అభినందించారు. ప్రతి సీనియర్ సిటిజన్ ఇలా ఓటు హక్కు వినియోగించుకునేలా సెక్టార్ ఆఫీసర్లు, బీఎల్ఓలు కృషి చేయాలన్నారు. అంతకుముందు ఆయన మార్నింగ్ విజిట్లో పుట్లంపల్లి ఎంసీసీ, ఎంఆర్ఎఫ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఉక్కాయపల్లె గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు, ఆకుల వీధి స్టడీ హాల్, వినాయనగర్ జీటీఎస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యం



చెన్నూరు : శివాలపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న అరుణమ్మ, నవ్యతేజ



చెన్నూరు : దుగ్గాయపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి పోచంరెడ్డి అరుణమ్మ, కోడలు పోచంరెడ్డి నవ్యతేజరెడ్డిలు తెలిపారు. సోమవారం వారు మండలంలోని కొక్కరాయపల్లె, శివాలపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఆర్, రామ సుబ్బారెడ్డి, శివయ్య యాదవ్, పుల్లయ్య యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, పుల్లారెడ్డి, ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

■ మండలంలోని ఉప్పరపల్లి హరిజనవాడ, దుగ్గనపల్లి, నర్సారెడ్డిపల్లెలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసయ్య యాదవ్, సొసైటీ డైరెక్టర్ గాజులపల్లె సంపూర్ణ రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

■ మండలంలోని గోపవరంలో తుమ్మల త్రిలోకనాథ రెడ్డి, మోహన్ రెడ్డి, గాజులపల్లి జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. షుగర్ ఫ్యాక్టరీలో జనార్దన్ రెడ్డి, కరుణాకర్, సుబ్బారెడ్డి, దొరస్వామి, మధు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.

■ మండలంలోని శేషయ్య గారి పల్లెలో బుజిరెడ్డి, శివ, సుబ్బారావు, శీను ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. చెన్నూరు మైనార్టీ కాలనీలో, అన్వర్ బాష, మునిర్ అహ్మద్, అబ్దుల్ రబ్, వారిస్, అశ్రత్, నూర్, సాదిక్ అలీ, ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



చెన్నూరు : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చెన్నూరు : గోపవరంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజలు న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



లీగల్ ఎయిడ్ క్లినిక్ సిబ్బందితో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్

కడప కోటిరెడ్డిసర్కిల్ : న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్ పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప నగరం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహిస్తున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను జడ్జి బాబా ఫకృద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సమస్యల కోసం లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సంప్రదిస్తే వారి సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు పంపడం జరుగుతుంది. తద్వారా వారి అర్జీ పై తగు పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం ఆయన స్వయంగా లీగల్ ఎయిడ్ క్లినిక్‌కు విచ్చేసిన వారితో మాట్లాడారు.

ప్రభుత్వ బాలుర వసతి గృహం సందర్శన..

సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్ కడప నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. పిల్లలు ఏయే తరగతుల్లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు.